


పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తాం

# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd




వ్యవసాయ మోటార్లను ధ్వంసం చేసిన దొంగలు..!

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 93 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 05 రూ - 03/- సోమవారం 01 ఏప్రిల్ 2024






## అధైర్య పడకండి..అండగా నేనుంటా..

# మాజీ సీఎం కేసీఆర్

■ రైతన్నలు ఏడుస్తుంటే.. ఢిల్లీలో రేవంత్ షికార్లు ■ లక్షల ఏకరాలలో పంద ఎండినా పట్టించుకోని కాంగ్రెస్ సర్కార్ ■ జనగామ, సూర్యాపేట, నల్గొండ జిల్లాలో ఎండిన పంటలను పరిశీలించిన కెసిఆర్ ■ రైతుల ఆవేదనను పంచుకున్న మాజీ సిఎం ■ పార్టీ పరంగా అండగా ఉంటామని భరోసా ■ రైతుల ఉసురు రేవంత్ సర్కార్ తగులుతుందన్న గులాబీ బాస్

**హైదరాబాద్/జనగామ/సూర్యపేట,మార్చి 31(పిసిడబ్ల్యూ న్యూస్)::** అన్నదాతకు అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పొలంబాట పట్టారు. రైతుకు బాసటగా నిలిచేందుకు, కాంగ్రెస్ పాలనలో అన్నదాతలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకు జనగామ, సూర్యాపేట, నల్లగొండ జిల్లాల్లో పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా నేటి ఉదయం జనగామ జిల్లా దేవరుప్పల మండలం ధరావత్తండా లో పర్యటించారు.దేవరుప్పల మండలం ధర్మ గడ్డ తండాలో ఎండిన వరి పంట పొలాలను మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత కెసిఆర్ తో మాజీ మంత్రి ఎర్రబెల్లి,సత్యవతి,శ్రీనివాస్ గౌడ్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి బండ ప్రకాష్ ఎమ్మెల్సీ రవీందర్ రావు క్యామ మల్లేశం తదితరులు కలిసి ఎండిన పంటలను పరిశీలించి రైతులు బానోతు వీర నాయక్ మాలో తు లక్ష్మణ్ గుగులోతు రాజమ్మ ఆంబోతు సత్తమ్మ పుల్సోతు ధరమ్ సింగ్ లతో ముచ్చటించారు. ఆంబోతు సత్తమ్మ మాట్లా డుతూ 8 ఎకరాల వరి వేశానని సాగునీరు అందక ఆరు ఎకరాల పంట ఎండిపోయిందని గతంలో నాలుగు బోర్లు వేసి నష్టపోయామని ఇప్పుడు పంట చేతికి వస్తుందనుకుంటే ఎండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కూతురి పెండ్లి చేద్దా మనుకున్నామని ఇలాంటి నష్టం ఎదురై ందని మీరే ఆదుకోవాలని మీ ప్రభుత్వంలోనే సాగునీరు వచ్చిందని అన్నారు దీంతో మాజీ ముఖ్య మంత్రి స్పందిస్తూ పంట ఎండిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలని తక్షణమే ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా రైతుల పక్షాన ఉండి పోరాడుతానని

వివరాలు 2లో

## కాంగ్రెస్‌లోకి కడియం శ్రీహరి, కావ్య...



**హైదరాబాద్,మార్చి 31(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్‌లో బిఆర్ఎస్ ఎంఎల్ఎ కడియం శ్రీహరి, ఆయన కూతురు కావ్య చేరారు. జూబ్లీహిల్స్‌లో ముఖ్యమంత్రి ఇంట్లో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జీ దీపా దాస్ మున్షీ సమక్షంలో కడియం కాంగ్రెస్‌లో చేరారు. కడియం శ్రీహరి, కావ్యకు మున్షీ,కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. కడియం కుటుంబానికి వరంగల్ ఎంపి టికెట్ ఇచ్చే అవకాశం ఉంది.

## టచ్ చేసి చూడండి...
## ఏం జరుగుతుందో తెలుస్తుంది
# మంత్రి పొన్నం...



**హైదరాబాద్,మార్చి 31(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్‌ను టచ్ చేసి చూడండి, ఏం జరుగుతుందో చూస్తారంటూ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విపక్ష పార్టీలకు వార్నింగ్ ఇచ్చారు. బిజెపి గేట్లు తెరిస్తే కాంగ్రెస్ కుప్పకూలుతోందన్న బిజెపి ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలకు మంత్రి పొన్నం స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. మాది ప్రజల చేత

వివరాలు 2లో

## ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం..?



**హైదరాబాద్,మార్చి 31(పిసిడబ్ల్యూ న్యూస్):** ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక మలుపు చోటు చేసుకోబోతున్నట్టుగా సమాచారం. ఈ వ్యవహారానికి అంతటికీ ప్రధాన కారణమైన రిటైర్డ్ పోలీసు ఆఫీసర్ ఇండియాకు రానున్నట్టుగా తెలుస్తోంది. ఈ కేసులో ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న రిటైర్డ్ ఐపీఎస్ ఆఫీసర్ ప్రభాకర్ రావు ఒకటి రెండు రోజుల్లో హైదరాబాద్ చేరు కునే అవకాశాలు ఉన్నట్టుగా సమాచారం. ఈ కేసు నమోదుకు ముందే అమెరికా వెళ్లిన ప్రభాకర్ రావు ప్రోద్భలంతోనే ట్యాపి ంగులకు పాల్పడినట్టుగా ఇప్పటి వరకు జరిగిన విచారణలో తేలింది. అరెస్ట్ అయిన పోలీసు అధికారుల కన్ఫెషన్ రిపోర్ట్

వివరాలు 2లో

## అద్వానీ ఇంటికెళ్లి భారత రత్న ప్రదానం చేసిన రాష్ట్రపతి ముర్ము...




# పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డ నగదు

3లో

# బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

**- సంఘటన స్థలాన్ని పరిశీలించిన శాసన సభ్యురాలు**



**తొర్రూరు, మార్చి 31(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని గుడిబండ తండా పరిధిలోని ఇండియా తండలో బానోతు శీను షార్ట్ సర్క్యూట్ ద్వారా ఆదివారం ఇల్లు దగ్ధమైనట్లు గుర్తించారు. ఇంట్లోని సామాన్లు మొత్తం కాలి బూడిద అయిన విషయాన్ని తండావాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యేయశస్విని రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డిసంఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనుకోని సంఘటన వల్ల సర్వం కోల్పోయిన వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని పేర్కొన్నారు.

# తల్లిదండ్రుల జ్ఞాపకార్థం బెంచీల బహూకరణ....!





**మహబూబాబాద్, మార్చి 31(పిసిడబ్లూ న్యూస్):** మహబూబాబాద్ మండలం మాధవపురం గ్రామ మాజీ సర్పంచ్ ఇందిరా గాంధీ చే ఉత్తమ సర్పంచ్ అవార్డు పొందిన కీర్తి శేషులు ఇస్లావత్ ధూప్ సింగ్ జ్ఞాపకార్థం వారి కుమారుడు సీరోలు మండలం కోత్తూరు (సి) గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మహబూబాబాద్ జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు ఇస్లావత్ లచ్చిరాం నాయక్ పది బెంచీలను మహబూబాబాద్ మండలం ఇస్లావత్ తండాలో వివిధ కూడళ్లలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాజీ ఎంపిటిసి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్ది వెంకటరెడ్డి మాట్లాడుతూ ధూప్ సింగ్ నాయక్ ఉమ్మడి మాధవపురం కు ఏకగ్రీవ సర్పంచ్ గా ఎన్నికై ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అదే విధంగా వారి కుమారులు కూడా మంచి పనులు చేసి గ్రామాభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇస్లావత్ వెంకన్న, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బొడ కృష్ణ నాయక్ ,ఉప సర్పంచ్ రవి నాయక్ ,శంకర్ నాయక్ ,భావుసింగ్ నాయక్ , రవి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం..?


(మొదటి పేజీ తరువాయి)

ఆధారంగా ప్రభాకర్ రావుతో పాటు ఐ న్యూస్ ఛానెల్ ఎండీ శ్రవణ్ కుమార్ రావులకు లుక్ ఔట్ నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. వీరిలో ప్రభాకర్ రావు స్వస్థలానికి రానున్న నేపథ్యంలో ఇన్వెస్టిగేషన్ టీమ్ ప్రభాకర్ రావును విచారించే అవకాశం ఉంది. ఎల్ఓసి ఇచ్చిన తరువాత ప్రభాకార్ రావు రాష్ట్ర స్థాయి క్యాడర్ లో ఉన్న ఓ పోలీసు అధికారితో వాట్సప్ కాల్ లో మాట్లాడినట్టుగా ప్రచారం జరిగిన సంగతి తెలిసిందే. తాను జూన్, జులై మాసాల్లో వస్తానని కూడా చెప్పినట్టుగా కూడా పోలీసు వర్గాల సమాచారం. అయితే అనూహ్యంగా ఆయన ఇండియాకు వస్తున్నట్టుగా ప్రచారం జరుగుతుండడం ప్రాధాన్యతను సంతరించుకుంది. అంతేకాకుండా క్యాన్సర్ తో బాధపడుతున్న ఆయన చికిత్స కోసం వెళ్లానని కూడా వెల్లడిచినట్టుగా తెలుస్తోంది. చికిత్స పూర్తి కావడంతో ప్రభాకర్ రావు తిరుగు ప్రయాణం అవుతున్నారా లేక%ా% ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో నిజాలు నిగ్గు తేల్చడానికి వస్తున్నారా అనేది తెలియరావడం లేదు. ఎస్ఐబీ చీఫ్ గా బాధ్యతలు నిర్వర్తించిన ప్రభాకర్ రావు ఆధేశాల మేరకే రాజకీయ నేతలు, సిని, వ్యాపార ప్రముఖుల ఫోన్లు ట్యాపింగ్ చేసినట్టుగా అరెస్ట్ అయిన అధికారులు వివరించారు. వీరి కన్ఫెషన్ ఆధారంగా ప్రభాకర్ రావును విచారించి క్లారిఫై చేసుకోవడంతో పాటు ఈ తతంగానికి మూలకారకులు ఎవరన్నది కూడా తెలుసుకోనున్నారు. దీంతో ఎస్ఐబీ ఆఫీసు కేంద్రంగా సాగిన ట్యాపింగ్ వ్యవహారం అంతా ఓ కొలిక్కి వచ్చే అవకాశాలు ఉన్నాయి.

# పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తాం

**- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**









**గీసుగొండ, మార్చి 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా గీసుగొండ మండలం మరియాపురం గ్రామంలో ఆదివారం గ్రామ మాజీ సర్పంచ్ బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు అల్లం బాల్ రెడ్డి తో పాటు వందలాది మంది బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ ఇన్చార్జి కత్తి వెంకటస్వామి కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ కు ఈ పార్లమెంట్ ఎన్నికలు చివరి ఎన్నికలన్నారు. గతంలో తమ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ లో చేర్చుకొని నేడు నీతులు మాట్లాడడం సరికాదని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ అని. రాష్ట్రంలో 13-14 లోక్‌సభ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. వరంగల్ లోకసభ స్థానంలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలిచి తీరుతుందని రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీతోనే పోటీ అని స్పష్టం చేశారు. రాష్ట్రానికి ఇచ్చిన వాగ్ధానాలను కేంద్ర ప్రభుత్వం నెరవేర్చలేదని, బీజేపీ నాయకులు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ కు డిపాజిట్లు కూడా రావని, ఆ పార్టీ జూన్ తర్వాత కనిపించదని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. కెసిఆర్ కుటుంబం రాష్ట్రాన్ని అందినంత దోచుకు తిని నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని కూల్చడానికి ప్రయత్నిస్తున్నారని వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి కార్యకర్త గత అసెంబ్లీ ఎన్నికల్లో పని చేసిన దానికంటే రెట్టింపు కసితో పనిచేసి భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థిని వరంగల్ పార్లమెంటులో గెలిపించుకోని బీఆర్ఎస్ పార్టీని తరిమి కొట్టాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను హామీల అమలుకు శ్రీకారం చుట్టారని ఇప్పటికే ప్రజాపాలన ద్వారా వచ్చిన దరఖాస్తుల ఆధారంగా ఎంత మంది లబ్దిదారులు ఉన్నారు.. ఆరు గ్యారెంటీల్లో భాగంగా ప్రభుత్వం ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల వరకు చికిత్స, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను ప్రారంభించిందని మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ.2,500 చొప్పున అందించే పథకం అమలుపై సంబంధిత అధికారులు కసరత్తు చేయడం జరిగిందని గత ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధు స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను తీసుకురానుంది. ఈ మేరకు పథకం అమలులో కొన్ని మార్పులు చూసి ఎన్నికల తర్వాత ఇవ్వనుందని. ధరణి పోర్టల్‌లో సమస్యలు పరిష్కరిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రతి కర్యకర్త వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కోరారు. కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంటు ఇన్చార్జి కత్తి వెంకటస్వామి మాట్లాడుతూవరంగల్ బిడ్డగా తనకు వరంగల్ పార్లమెంట్ ఇన్చార్జిగా అవకాశం రావడం సంతోషంగా ఉందని ఎంతో పట్టుదలతో గత అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యేగా రేవూరి ప్రకాశ్ రెడ్డిని గెలిపించిన కార్యకర్తలకు,నాయకులను అభినందిస్తున్నట్లు వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఇదే పట్టుదలతో పరకాల నియోజకవర్గం నుండి వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థికి లక్ష ఓట్లు మెజార్టీ వచ్చేలా ప్రతి కార్యకర్త కృషిచేసి రేవూరి ప్రకాశ్ రెడ్డి ని రాష్ట్ర నాయకత్వం అభినందించేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోజిల్లా నాయకులు, మండల అధ్యక్షులు,నాయకులు, అధికారులు, వివిధ మండలాల, గ్రామాల అధ్యక్షులు,కార్యకర్తలు యూత్ నాయకులు, వివిధ గ్రామల ప్రజలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడకండి..అండగా నేనుంటా..: మాజీ సీఎం కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

రైతులు అధైర్య పడద్దని అండగా ఉంటానని భరోసానిచ్చారు. అదేవిధంగా ఆంబోతు సత్తమ్మ కుమార్తె వివాహానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించేందుకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ కు సూచించారు. ఎండిన పంటను పరిశీలించి రైతుల గోడును వినడం జరిగింది కానీ ఎలక్షన్ కోడ్ అమల్లో ఉందని మాట్లాడలేకపోతున్నానని కెసిఆర్ అన్నారు. అనంతరం అక్కడి నుంచి సూర్యాపేట జిల్లా తుంగతుర్తికి చేరుకున్నారు.. తుంగతుర్తితో పాటు అర్వపల్లి, సూర్యాపేట మండలంలో ఎండిన పంటలను పరిశీలించారు మాజీ సిఎం..రైతులతో ఆయన స్వయంగా మాట్లాడి పంటల పరిస్థితిని అడిగి తెలుసున్నారు.. ఏడేళ్లుగా ఒక్కసారి కూడా సాగునీరు ఇబ్బంది పడలేదని రైతులు కెసిఆర్ ముందు కన్నీరుమున్నీరయ్యారు.. పొట్టు మీదకు వచ్చిన పంటను నీరు లేక కాపాడుకోలేకపోతున్నామంటూ రైతుల గొల్లుమన్నారు.. భూగర్భ జలాలు సైతం అడగట్టడంతో బోర్లు వట్టిబోయాయని కెసిఆర్ కు రైతులు వివరించారు. కనీసం పశువులకు కూడా నల్గొండ జిల్లాలో నీరు దొరకడం లేదన్నారు రైతన్నలు.. ఎండిన పంటపొలాలను చూస్తూ ఏడ్వడం తప్ప ఏమీ చేయలేకపోతున్నామంటూ అన్నదాతాలు బోరుమన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం తరుపున ఇంత వరకు ఒక్క నేత కూడా తమ వైపు చూడలేదని, సాగు నీరు అడిగితే వర్షాలు లేకపోతే మేం చేస్తామంటూ కాంగ్రెస్ నాయకులు అంటున్నారంటూ ఆరోపించారు.. ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ, రైతులకు అన్ని విధాల పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.. తమది రైతు ప్రభుత్వమని, అందుకే తమ ప్రభుత్వంలో రైతులందరూ రారాజుల బతికారన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో మళ్లీ రైతుల బతుకులు మొదటికొచ్చాయంటూ ఆవేదన వ్యక్తం చేశారు కెసిఆర్.రాష్ట్రంలో లక్షల ఎకరాల్లో పంటలు ఎండి రైతన్న కన్నీళ్లు పెడుతుంటే.. కనీసం చీమ కుట్టినట్టయినా ఈ కర్కశ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదంటూ మండి పడ్డారు..రైతులు ఏడుస్తుంటే ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతూ.. రాజకీయాలలో బిజీగా ఉన్న దుర్మార్గపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ గులాబీ బాస్ ధ్వజమెత్తారు.. అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందన్నారు.. ఎద్దు ఏడ్చిన రాజ్యం రైతు కన్నీరు పెట్టిన రాష్ట్రం ఎన్నిటిక అభివృద్ధి చెందలేదన్నారు.. రైతుల ఉసురు రేవంత్ సర్కార్ కు తగులుతుందని అన్నారు కెసిఆర్ .. పార్టీ పరంగా రైతన్నలను ఆదుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఇది ఇలా ఉంటే నేటి ఉదయం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రం నుంచి బస్సులో రోడ్డు మార్గాన జనగామ జిల్లాకు బయల్దేరిన కేసీఆర్‌కు.. అడుగడుగా ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు బ్రహ్మరథం పట్టారు. బీఆర్ఎస్ అధినేతకు ధరావత్‌తండా వాసులు ఘనస్వాగతం పలికారు. అక్కడ రైతులను పరామర్శించిన కెసిఆర్ సూర్యాపేట, నల్గొండ జిల్లాలో పర్యటించారు. మధ్యాహ్నం ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి క్యాంపు కార్యాలయానికి చేరుకున్న కెసిఆర్ . అక్కడే మధ్యాహ్న భోజనం చేశారు.. అక్కడే కొంత సేపు విశ్రాంతి తీసుకుని నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని నిడమనూరుకు బయలు దేరారు. కేసీఆర్ వెంట ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, శ్రీనివాస్ గౌడ్, జగదీష్ రెడ్డి తదితరులున్నారు.

# టచ్ చేసి చూడండి... ఏం జరుగుతుందో తెలుస్తుంది: మంత్రి పొన్నం...

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నుకోబడిన ప్రభుత్వమని, దేనినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. శనివారం గాంధీభవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మా ప్రభుత్వాన్ని కులగొడతామంటున్నారు, మీరు ఏమైనా జ్యోతిష్యం చెప్పారా..? అని ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డిని మంత్రి పొన్నం ఎద్దేవా చేశారు. మూరు?లు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలన్నారు. బిజెపి బలహీన వర్గాల వ్యక్తిని అధ్యక్ష పదవి నుంచి తొలగించి కిషన్‌రెడ్డికి ఇచ్చారని గుర్తు చేశారు.

**బిసిలకు అధ్యక్ష పదవి ఎందుకు ఇవ్వలేదు?**

టిఆర్ఎస్ పార్టీ పెట్టిన దగ్గర నుంచి నిన్నటివరకు బలహీన వర్గాల వ్యక్తికి అధ్యక్ష పదవిని ఎందుకు ఇవ్వలేదని ఆయన కెటిఆర్‌ను ప్రశ్నించారు. పదేళ్లు ముఖ్యమంత్రిగా చేసిన తర్వాత అయినా సరే అధ్యక్ష పదవి వేరే వ్యక్తికి ఇవ్వవచ్చు కదా, ముఖ్యమైన పదవులు అన్నింటిలోనూ మీరే ఉండి, ఇంకా దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టుగా మాట్లాడుతున్నారని పొన్నం ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పాలనలో బిసిలకు ఏం చేశారో చెప్పాలంటూ కెటిఆర్‌ను ఆయన నిలదీశారు. బిఆర్ఎస్ పాలనలో బడుగు బలహీన వర్గాలకు ఏం న్యాయం చేశారో చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కులగణన చేపట్టామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 16 కులాలకు కార్పొరేషన్లు కేటాయించామన్నారు. కాంగ్రెస్‌లో బలహీన వర్గాలకు అన్యాయం జరిగితే అడిగే స్వేచ్ఛ తమకుందని ఆయన పేర్కొన్నారు.

# అద్వానీ ఇంటికెళ్లి భారత రత్న ప్రదానం చేసిన రాష్ట్రపతి ముర్ము...

**హైదరాబాద్/న్యూఢిల్లీ,మార్చి 31(పిసిడబ్ల్యూ న్యూస్):** బిజెపి సీనియర్ నేత లాల్ కృష్ణ అద్వానీ ఇంటికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వెళ్లి 'భారత రత్న'పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ, ఉపరాష్ట్రపతి జగదీప్ దన?ర్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, తదితర నేతలు పాల్గొన్నారు. కేంద్రం ఇటీవల ఐదుగురికి భారత రత్న అవార్డులు ప్రకటించిన సంగతి తెలిసిందే. వారిలో మాజీ ప్రధాని పివి. నరసింహా రావు, మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్, వ్యవసాయ శాస్త్రజ్ఞుడు ఎమ్.ఎస్.స్వామినాథన్, బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ లకు మరణానంతరం భారత రత్న అవార్డులు దక్కాయి. మార్చి 30న రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 'భారత రత్న' అవార్డులను అందజేశారు. పివి. నరసింహా రావు తరఫున ఆయన కుమారుడు ప్రభాకర్ రావు, చరణ్ సింగ్ తరఫున ఆయన మనుమడు జయంత్ సింగ్ అవార్డులను అందుకున్నారు. ఇక స్వామినాథన్, కర్పూరి ఠాకూర్ తరఫున వారి కుటుంబ సభ్యులు అవార్డును అందుకున్నారు. అద్వానీ అనారోగ్య కారణాల వల్ల ఇవాళ రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ ఆయన ఇంటికి వెళ్లి 'భారత రత్న' ప్రదానం చేశారు.



# వ్యవసాయ మోటార్లను ధ్వంసం చేసిన దొంగలు..!

**- లబోదిబో అంటున్న అన్నదాతలు..! - ఆలస్యంగా వెలుగులోకి..! - పాకాల వాగు ఆనుకొని ఉన్న వ్యవసాయ మోటార్లు ధ్వంసం - మోటార్లను ధ్వంసం చేసి కాపర్ వైర్ చోరీ.. - ఇసుకను తోడికెళ్తున్న సమయంలోనే వరుస దొంగతనాలు - ఇసుక దొంగలే ఈ పని చేశారంటూ పలువురు రైతుల ఆరోపణ**





**బయ్యారం,31(పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలోని పాకాల ఏరు పక్కనే రైతులు సాగు చేసుకుంటున్న పంట పొలాలకు నీరు అందించేందుకు ఏటి ఒడ్డున విద్యుత్ మోటార్లను అమర్చుకొని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈనెల 10న, పెద్దిన్ని వెంకటేశ్వర్లు రైతు తమ పంట పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లగా అతని విద్యుత్ మోటారు ధ్వంసం చేసి దొంగలు మోటార్ లోని కాపరు వైరును దొంగిలించినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీని పై రైతు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇది మరవక ముందే వరుసగా ఇదే నెలలో బంజర తండకు చెందిన భూక్య హరి,బయ్యారం జీపికి చెందిన పోలారపు తాత విద్యుత్ మోటార్ 5 హెచ్.పి రెండు మోటార్ లను వరసగా ధ్వంసం చేసి వాటిలోని కాపరు వైరును దొంగలు తస్కరించినట్లు సమాచారం.పుట్టగుంట సత్తిబాబు విద్యుత్ మోటారు వైర్ లను కట్ చేసినట్టు తెలిపారు.దీనితో మండు టెండలో తమ పంట పొలాలను కాపాడుకునే ప్రయత్నంలో నీటిని తోడే మోటార్ లు దొంగలు వరుసగా చోరీలకు పాల్పడుతూ ధ్వంసం చేసి వాటిలో కాపర్ (రాగి) వైరు దొంగిలించి అన్నదాతలకు ఒక్కొక్కరి కి 40 నుండి 50 వేల రూ.లు నష్టం చేకూర్చడం తో వారు లబో దిబో మంటూ ఆవేదన చెందుతున్నారు.దీనిపై రైతు స్తానిక పోలీసు స్టేషన్లో ఈ నెల 10 న, పిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. దీనిపై (ఎస్పీ) ట్రైనీ, ఎస్ ఐ పండరీ చేతన్ కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

**- కాంగ్రెస్ పార్టీలో బారి చేరికలు**



**సంగెం, మార్చి 31(పిసిడబ్ల్యూ న్యూస్):** సంగెం మండలం నార్లవాయి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి.పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కండువా కప్పి ఆహ్వానించారు.మండల అధ్యక్షులు చొల్లేటి మాధవ రెడ్డి , గ్రామ పార్టీ అధ్యక్షుడు నాతి సుధాకర్, యూత్ అధ్యక్షుడు దమెరుప్పుల వీరేశం ఆధ్వర్యంలో చేరికలు జరిగాయని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారు కోడూరి రజిత– రమేష్ (మాజీ సర్పంచ్), ఆకుల రాజు , ఆకుల లావణ్య–రాజు, మొల్లూరి కవిత – యాకయ్య,మాదినేని పరమేష్ (యూత్ అధ్యక్షులు),రొట్టె అనిల్, తాడెం శ్రీనివాస్ ,మిట్టపల్లి రమేష్,ఆకుల నాగరాజు,తాడెం పద్మ, సింగిరెడ్డి శ్రీనివాస్( రాజయ్య),సింగిరెడ్డి శ్రీనివాస్( కొంరయ్య), చిన్నపెళ్ళి సారయ్య, మొల్లూరి మొగిళి ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు నాతి సుధాకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దామెరుప్పుల వీరేష్, మండల ఉపాధ్యక్షులు గుళ్ళపెళ్ళి చంద్రశేఖర్, యూత్ ప్రధాన కార్యదర్శి బర్ల అనిల్, యూత్ ఉపాధ్యక్షులు మొల్గూరి రాజినికాంత్ , గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు పిట్టల మొగిళి, వర్కింగ్ ప్రెసిడెంట్ బర్ల ఎల్లయ్య, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు సింగారం సునిల్, గ్రామ ప్రధాన కార్యదర్శి నామిండ్ల రాజు, గ్రామ సహాయ కార్యదర్శి బర్ల స్వామి, సీనియర్ నాయకులు దామెర బాబు, ముస్కు ఇంద్రారెడ్డి, సింగిరెడ్డి పరమేశ్వరు, చిన్నపెళ్ళి లక్ష్మినారాయణ, యూత్ నాయకులు చిన్నపెళ్ళి అఖిల్, దామెర చంద్రమోళి, దోరం నరేష్, దామెర సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శిగా గాజుల నిరంజన్, కుక్కల విజయ్ కుమార్





పరకాల, **మార్చి 31(పిసిడబ్ల్యూ న్యూస్):** భారతీయ జనతా పార్టీ పరకాల పట్టాభి శాఖలో మరొకసారి ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిన పరకాల పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి కి, బిజెపి పరకాల కాంటెస్ట్ ఎమ్మెల్యే డాక్టర్. కాళీ ప్రసాద్ రావు కి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హుజురాబాద్ నియోజకవర్గ ప్రబారిడాక్టర్. పెసర్ విజయచందర్ రెడ్డికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్. సిరంగి సంతోష్ కుమార్కి, బిజెపి జిల్లా,రాష్ట్ర నాయకులకు ప్రజప్రతినిధులకు,నా శ్రేయోభిలాషుల అందరికీ పేరుపేరునా నా హృదయపూర్వక ధన్యవాదాలు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అధిక మెజారిటీతో బిజెపి అభ్యర్థి అరూరి రమేష్ విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు.

## పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డ నగదు



**పరకాల, మార్చి 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఆదివారం పరకాల పోలీసులు పాత ఏటీఎం సెంటర్లో ఉదయం వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా.. చెల్లుబాటు అయ్యే పత్రం లేకుండా డబ్బును తీసుకొని వెళ్తున్న.. భూపాల్ పల్లి జిల్లా రేగొండ మండలానికి చెందిన గిరబోయిన చిన్ని తనిఖీల్లో రూ.1,65,000 నగదు స్వాధీనం చేసుకున్నారు . ఇట్టి మొత్తాన్ని సరైన రసీదు లేకపోవడంతో స్వాధీనం చేసుకుని సరైన పరిశీలన కోసం పరకాల ఆర్డీవో ముగ్గురు సభ్యుల కమిటీ కి సరెండర్ చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు.

## టీజీపీఏ వ్యవస్థాపకులు మోత్కూరి యాదయ్య ఘనంగా జన్మదిన వేడుకలు

**- టీజీపీఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు)**

**జమ్మికుంట, మార్చి 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని ప్రభు ఆర్ట్ గ్యాలరీలో తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ టిజిపిఏ రాష్ట్ర వ్యవస్థాపకులు మోతుకూరి యాదయ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.యాదయ్య జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథులుగా మేదర సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మధిర రవీందర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా టిజిపి ఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) మాట్లాడుతూ యాదయ్య పిల్లలను ప్రభుత్వ గురుకులాల పాఠశాలలో చదివిస్తూ, వారి పిల్లల బాగోగులే కాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, జనరల్ గురుకులాలలో చదువుతున్నటువంటి నిరుపేద బిడ్డలకు నాణ్యమైన విద్య, మెరుగైన భోజనం, మెరుగైన వైద్యం, మౌలిక సదుపాయాల కల్పన కోసం నిరంతరం పాటుపడుతూ తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ 2016లో స్థాపించి వ్యవస్థాపకులుగా కొనసాగుతూ గురుకుల పిల్లల హక్కుల కోసం నిరంతరం పాటు పడుతూ సంఘ ప్రయోజనాల కోసం, సంఘ పటిష్టత, నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నటువంటి యాదయ్య జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని, నిరుపేద విద్యార్థుల హక్కుల కోసం పోరాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాచపల్లి మహేందర్, కల్వల ప్రభాకర్, మహేష తిరుపతి, అంబాల రాజు, మహేష రవి, ఇనుగాల రమేష్ బాబు, స్వామి తదితరులు పాల్గొన్నారు.



## దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

**పరకాల, మార్చి 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇతర రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు సీఐ రవిరాజు తెలిపారు. వివరాల్లోకి వెళితే.. పరకాల బస్టాండ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా ఇద్దరు వ్యక్తులు కనబడగా వారిని పట్టుకుని విచారించగా వారు ఒడిస్సా రాష్ట్రానికి చెందిన వ్యక్తులని, వారు కూలి పని కోసం తెలంగాణ వచ్చి వరంగల్ లో దిగి వరంగల్ నుండి భూపాలపల్లి మీదుగా కాళేశ్వరం వైపు వెళుతుండగా పరకాలలో దిగి పరకాలలో పని కోసం అక్కడక్కడ తిరిగేసరికి వారి భోజనాలకు చార్జీలకు డబ్బులు అయిపోయేసరికి వారు ఏదైనా దొంగతనం చేద్దామని నిర్ణయించుకొని, పరకాల బస్టాండ్ లో భూపాల్ పల్లి ఎక్కే బస్సు వద్ద రద్దీ జనం ఉండడంతో అక్కడికి వెళ్లి ప్రయాణికుల జేబులోల నుండి రెండు సెల్ ఫోన్లను దొంగిలించారని, మరలా అదే గ్రామంలో ఆదివారం పరకాల బస్టాండ్ కు వస్తుండగా.. పోలీసులు వారిని పట్టుకొని విచారించగా.. వారి పేర్లు 1) ఆకాష్ ప్రధాన్ తండ్రి టిక్కా ప్రధాన్ వయసు(20) కులం ఎరుకల,వృత్తి కూలి ఒడిస్సా రాష్ట్రం,2) సమీర్ ప్రధాన్ తండ్రి శీను ప్రధాన్ వయసు (18) కులం ఎరుకల వృత్తి కూలి ఒడిస్సా రాష్ట్రం అని, వారి వద్ద నుండి రూ. 20 వేల విలువగల సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా దొంగలను వి పట్టుకున్న ఎస్సై రమేష్ , కానిస్టేబుల్ నాగరాజు, హెచ్ జి సుధాకర్ ల ను పరకాల సీఐ రవిరాజు అభినందించారు.




## మార్కెట్లోని అన్ని వసతులు కల్పిస్తాం

**- కూరగాయల మార్కెట్‌ను సందర్శించిన శాసనసభ్యురాలు**







**తొర్రూర్, మార్చి 31(పీసీడబ్ల్యు న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలో గల పాత బస్టాండ్ ప్రాంతంలో నిర్మించిన అతి పెద్ద కూరగాయల మార్కెట్ కి అన్ని రకాల వసతులు లేక బోసిపోయి కనిపిస్తున్న మార్కెట్ నిర్మాణం చేపట్టిన నుండి పరిస్థితులు అనుకూలంగా లేని విషయాన్ని పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు యశస్విని రెడ్డికి దృష్టికి తీసుకువెళ్లారు స్థానికులు. అక్కడి పరిస్థితులను గమనించేందుకు ఆదివారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కూరగాయల మార్కెట్ను సందర్శించారు.లక్షలు వెచ్చించి భవనాన్ని నిర్మింపజేసిన పరిస్థితులను గమనించిన ఎమ్మెల్యే కూరగాయల విక్రయదారులతో కల్విడిగా మాట్లాడి ఎంతో ఆప్యాయతతో వారిని ఆలింగనం చేసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తొర్రూరులో కూరగాయల మార్కెట్ లోని జీవనా ధారంగా బతుకుతున్న ప్రతి ఒక్కరి కోసం ప్రణాళిక బద్ధంగా ఆలోచించి ప్రతి ఒక్కరు సంతోషంగా జీవించేలా నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇదే భవనంలో మాంసం కృతులు కూడా విక్రయించేలా చర్యలు చేపడతామని అన్నారు. ఈ మార్కెట్లో మంచినీటి వసతి, వాష్ రూమ్ ,లేక రాత్రి వేళలో విద్యుత్ సౌకర్యం సరిగా లేదని విక్రయిదారులు కొందరు ఎమ్మె ల్యే దృష్టి కి తీసుకుపోగా, స్పందించిన ఎమ్మెల్యే అన్ని రకాల వసతులు కల్పిస్తామని అన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వెంట పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, మున్సిపల్ చైర్ పర్సన్ సురేందర్ రెడ్డి,కౌన్సిలర్ శంకర్ భారీసంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.


## సైలని బాబా దర్గాలో ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే

**- రేవూరి ప్రకాశ్ రెడ్డి ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య**

**దామెర, మార్చి 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా దామెర మండలం ఒగ్లాపూర్ గ్రామంలోని సైలని బాబా దర్గా లో ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య తో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ముస్లిం సహోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పవిత్ర మాసంగా జరుపుకునే రంజాన్ మాసాన్ని ముస్లిం సోదరులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని అన్నారు.రంజాన్ మాసం ముస్లిం సోదరులకు పవిత్ర మాసమని తనకు ఉన్నదాంట్లో ఇతరులకు సహకరించుకుంటూ మానవత్వాన్ని చాటుకునే అవకాశం ఈ పండుగ కల్పిస్తుందని అన్నారు. భారతదేశం ఏ ఒక్క మతానికి సంబంధించిన దేశం కాదని అన్ని మతాలను గౌరవిస్తూ ప్రజల్లో సోదర భావాన్ని పెంపొందించడమే మన దేశ ప్రత్యేకత అని అందుకే ప్రపంచంలోనే మన భారతదేశానికి గౌరవం ఉందని అన్నారు.అల్లా ఆశీస్సులతో పరకాల నియోజకవర్గంలోని ముస్లిం సోదరులు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరుకున్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందించిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రోల్ల బాబు



**నర్సంపేట, మార్చి 31(పిసిడబ్ల్యూ న్యూస్):**దుగ్గొండి రేబల్లె గ్రామాని చెంధీన గుగులోతు నాగరాజు ఆరోగ్యం బాగోలేక హాస్పిటల్ చేరారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి నాగరాజు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని అదేశించగా అధేశానుసారం బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను అందించినట్లు దుగ్గొండి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రోళ్ల బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెబల్లె గ్రామ మాజీ ఉపసర్పంచ్ మైనర్ మైసంపల్లి గ్రామ పార్టీ అద్యక్షుడు ఇటుకల మల్లారావు దుగ్గొండి గ్రామపార్టీ అద్యక్షుడు కొలిపాక బుచ్చయ్య మాజీ సుసైటీ చైర్మన్ మోకిడి లింగారావు తధితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకున్న డా.పెసరు విజయచందర్ రెడ్డి



**గీసుకొండ, మార్చి 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** గీసుగొండ మండలం కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,హుజురాబాద్ నియోజకవర్గ ప్రభరి, రెడ్ క్రాస్ హనుమకొండ జిల్లా చైర్మన్ డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నిమ్మగడ్డ జన్ విక్రమ్, నియోజకవర్గ కన్వనర్ ముల్క ప్రసాద్ ,జిల్లా కార్యదర్శి మోలుగురు శ్రీనివాస్ , ఆకుల వెంకన్న నాయకులు రాసుదరెడ్డి ,నారాయణరెడ్డి ,నాగరాజు, రాజేష్, రాము, సందీప్ పాల్గొన్నారు.

## అయ్యప్ప సేవా రత్న అవార్డు అందుకున్న శ్రీరామ్ మధుకర్



**గంగాధర, మార్చి 31(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ఆనంద గిరి సుందర ధర్మా శాస్త్ర అయ్యప్ప ఆలయ ధర్మకర్తలు శ్రీరామ్ శ్వేతా మధుకర్ గార్లకు అయ్యప్ప స్వామి సేవార్తి ఐక్య వేదిక వారి ఆధ్వర్యంలో శ్రీ జగద్గురు అభినవోద్ధాండ విద్యా శంకర భారతి వారి చేతులమీదుగా అయ్యప్ప సేవ రత్న అవార్డు అందుకోవడం జరిగింది. ఈ అవార్డును అయ్యప్ప ఆలయ నిర్మాణంలో ఆలయ ఆలనా పాలనలో సహకరించిన గురువులకు,పెద్దలందరికి నాకు అడుగడుగునా సహకరించిన నా శ్రేయోభిలాషులకు నా మిత్రులకు నా గ్రామ ప్రజలకు అంకితం ఇస్తున్నాను అని తెలుపుటకు సొంతోషిస్తున్నాను.

## ఎనుమాములలో ఘనంగా ఈస్టర్ వేడుకలు

**వరంగల్ ప్రతినిధి, మార్చి 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ నగరంలోని 14వ డివిజన్ ఎనుమాముల లోని ప్లాటినం బాప్టిస్ట్ చర్చి లో అధివారం ఏసు క్రీస్తు పునరుద్దాన దినం ను పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు చేసి ఈస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి వేడుకలకు ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య పాల్గోని క్రైస్తవ సంఘ పెద్దలకు, యవ్వనస్థులు మరియు స్త్రీల సమాజానికి ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సంఘ కాపరి మరియు సంఘ పెద్దలు సిరిసిల్ల రాజయ్య ను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమములో ఎనుమాముల కాంగ్రెస్ గ్రామ శాఖ అద్యక్షులు సౌరం అభిలాష్ ప్రధాన కార్యదర్శి సౌరం చిన్నయ్య, సౌరం శుభాష్, దామెర ప్రవీణ్, దామెర ఆనందం, సౌరం ప్రభాకర్, సౌరం జయకర్, దామెర ప్రసాద్, సౌరం టోని, సౌరం నిఖిల్ మరియు సంఘ పెద్దలు దామెర సామెల్, సౌరం ప్రభాకర్, సౌరం ఆంద్రయ్య, సౌరం ప్రభుదాస్, దామెర ఏలియా తధితరులు పాల్గొన్నారు.



## జిల్లా విద్యశాఖ అధికారిపై చెర్యలు తీసుకోవాలి

**ఎస్టీ జాతీయ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్**



**గూడూరు, మార్చి 31(పిసిడబ్ల్యూ న్యూస్):** గూడూరు మండల కేంద్రంలోని పదవ తరగతి పరీక్ష కేంద్రానికి తనిఖీ చేయడానికి విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు విధులు నిర్వహిస్తున్న ఐదుగురు ఇన్విజిలెటర్ లను సస్పెండ్ చేశారు. విషయం తెలుసుకున్న జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ దీని పై ఎలాంటి విచారణ చేయకుండా ఎలా సస్పెండ్ చేస్తారు?ఇది అన్యాయమని దళిత గిరిజన ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తూ వారిపట్ల అమర్యాదగా వ్యవహరిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదివారం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కి తెలిపారు. జిల్లా కలెక్టర్ తో చరవాణిలో మాట్లాడిన హుస్సేన్ నాయక్ తక్షణమే సస్పెండ్ చేసిన వారిని విధుల్లోకి తీసుకొవాలి. అలాగే జిల్లా విద్యాశాఖ అధికారిపై జిల్లా కలెక్టర్ 24 గంటల్లో చర్యలు తీసుకోవాలి లేని పక్షం లో నోటీసులు జారీ చేస్తారని హెచ్చరించారు. పబ్లిక్ రిఫరెంటెంటివ్ గా ఉన్నటువంటి అధికారి కనీసం ఫోన్ చేస్తే కూడా ఫోన్ లిఫ్ట్ చేయలేనటువంటి పరిస్థితిలో అతను ఉన్నారని వారి యొక్క ప్రవర్తన తీరును జిల్లా కలెక్టర్‌కు వివరించడం జరిగిందని పేర్కొన్నారు.

## వ్యక్తిగత గొడవలను అధికార పార్టీపై రుద్దడం సిగ్గు చేటు

**- ఇంచేర్ల గ్రామములో జరిగిన సంఘటనపై రాజకీయాలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు**

**- మా కార్యకర్త శనబోయిన అశోక్ ఇంటిపై గుండాలతో దాడి చేయించింది బిఆర్ఎస్ పార్టీ: కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్**



**ములుగు జిల్లా, మార్చి 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు మండలం ఇంచేర్ల గ్రామములో జరిగిన ఘటన పై పూర్తి స్థాయిలో పోలీస్ లు విచారణ చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్త శనబోయిన అశోక్ పై ఇదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మామిడి అశోక్ కొంత మంది గుండాల తో ఇంటి పై దాడి చేసి అతనిని తీవ్రంగా కొట్టడం తో పాటు అతని బైక్ కారు ను ద్వంసం చెయ్యడం తో ఆత్మ రక్షణ కోసం కత్తి పడితే మమ్మల చంపడం కోసం అని బిఆర్ఎస్ నాయకులు రాజకీయం చేయడం సిగ్గు చేటని గత కొన్ని సంవత్సరాలుగా శానాబోయిన అశోక్ మామిడి అశోక్ లకు వ్యక్తిగత గొడవలు ఉన్నాయని పలుమారు ఒకరి పై ఒకరు పోలీస్ స్టేషన్లో పిర్యాదులు కూడా చేసుకోవడం జరిగిందని వ్యక్తిగతంగా జరిగిన గొడవను అధికార పార్టీ పై రుద్దడం హాస్యాస్పదం 10 యేండ్లు పాలించిన బిఆర్ఎస్ పార్టీని మొన్న జరిగిన ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించిన వాళ్ళ బుద్ధి మారటం లేదని మీలాగా మేము అక్రమ కేసులు పెట్టడం ఇండ్ల పైన దాడి చెయ్యడం మా నైజం కాదని తప్పు చెయ్యం తప్పు చేసిన వారిని ఎంతటి వారైనాన ఓదలి పెట్టం అని పోలీసులు ఇన్న జరిగిన ఘటన పై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని మా కార్యకర్త పైన జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ బిఆర్ఎస్ గుండాలపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

## నవోదయలో సీటు సాధించిన గుర్తూర్ విద్యార్థిని




**తొర్రూర్, మార్చి 31(పిసిడబ్ల్యు న్యూస్):** కష్టించి పనిచేసిన కష్టించి విద్యను అభ్యసించిన సాధించినది ఏదీ లేదని నిరూపించింది ఈ చిన్నారి. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని గుర్తురు గ్రామానికి చెందిన పంజాల హిమబిందు. పంజాల బుచ్చి రాములు, అరుణ దంపతుల పెద్ద కూతురు హిమబిందు జవహర్ నవోదయ సీబీఎస్సీ ఐదు జిల్లాలకు ఒక స్కూలు 14 వేల విద్యార్థులు పోటీ పరీక్షలో పాల్గొనగా మొత్తం 80 సీట్ల నుండి పోటీల్లో పాల్గొని విజయం సాధించింది. తండ్రి వృత్తి రీత్యా ఆటో డ్రైవర్ అయినప్పటికీ తన పిల్లల కొరకు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి హరిత అకాడమీలో ఒక సంవత్సరం పాటు కోచింగ్ ఇప్పించడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం ఈ చిన్నారి తొర్రూర్ ప్రభుత్వ పాఠశాలలోవిద్యను నభ్యసిస్తుందని పేర్కొన్నాడు. నవోదయలో సీటు సంపాదించుకున్న చిన్నారికి ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందనలు తెలుపుతున్నారు. తన కూతురు ఇంతటి విజయం సాధించేందుకు కోచింగ్ సెంటర్లో వారు నేర్పిన విద్య, పాఠశాలలో క్రమశిక్షణగా విద్యను బోధించడం ఇంటి వద్ద తల్లి అరుణ చిన్నారి పట్ల శ్రద్ధ కనపరిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## కుమార్తె సమాధి ఏర్పాటుకు తల్లి ఆరాటం

**- బిడ్డ జ్ఞాపకార్థంగా సమాధి నిర్మించుకునేందుకు అనుమతి ఇవ్వాలి**

**- ఓ తల్లి రెండు చేతులు జోడించి వేడుకోలు**





**ఇల్లందు,31(పిసిడబ్ల్యూ న్యూస్):** భౌతికంగా లేకపోయినా కూతురు జ్ఞాపకాలను మరిచి పోలేని ఓ తల్లి తన కూతురు జ్ఞాపకార్థం సమాధిని నిర్మించుకునేందుకు అనుమతి ఇవ్వాలంటూ ఇల్లందు మున్సిపల్ కమిషనర్ తో పాటు చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్ రావు ను రెండు చేతులు జోడించి వేడుకుంటూ కన్నీటి పర్యాంతమైంది . చిన్నప్పటి నుంచి అల్లారు ముద్దుగా పెంచుకున్న తన కుమార్తెకు వివాహం చేసి బంగారు జీవితాన్ని అందజేద్దామను కున్న క్రమంలో కుమార్తె మృతితో ఆ ఇంట్లో చీకటి విషాదం నెలకొంది. ఏనాడు కూడా తల్లిని వీడని ఆ కుమార్తె అకస్మాత్తుగా మృతి చెందడంతో తల్లి నేటికి దుఃఖ సాగరంలో నే జీవనం సాగిస్తుంది.బిడ్డ లేని జీవితం నాకెందుకు అంటూ ప్రతిరోజు రోదిస్తోంది.తన బిడ్డ జ్ఞాపకాలు మరిచిపోలేని ఆ తల్లి రెండు మూడు రోజులకు ఒకసారి స్మశాన వాటికలో కూతురిని ఖననం చేసిన ప్రదేశం కు వెళ్లి తన గుండె బరువు తగ్గించుకునేందుకు కన్నీరు మున్నీరవుతుంది.తన కూతురి జ్ఞాపకాలతో బతుకుతున్న ఆ తల్లి తన కుమార్తె జ్ఞాపకార్థం సమాధిని నిర్మించుకునేందుకు అనుమతి ఇవ్వాలంటూ మున్సిపల్ కమిషనర్ తో పాటు చైర్మన్ ని రెండు చేతులు జోడించి వేడుకుంటుంది . వివరాల్లోకి వెళితే.....ఇల్లందు పట్టణంలోని జగదంబ సెంటర్ సాయిబాబా టెంపుల్ సమీపంలో నివసిస్తున్న వేముల పద్మ వెంకటేశ్వర్లు దంపతుల కుమార్తె హిమ బిందు గత నాలుగు నెలల క్రితం మృతి చెందింది. హిమ బిందును ఎంతో అల్లారు ముద్దుగా పెంచారు. ఏ రోజున కూడా తల్లిని వదిలిపెట్టి ఎక్కడికి కూడా వెళ్లలేదు. హిమ బిందు బాల్యం నుంచే విద్యలో ప్రథమ స్థానంలో రాణించేది.విద్యతోపాటు సామాజిక సేవ లో ముందంజలో ఉండేది.విద్యార్థి సంఘంలో పనిచేస్తూ విద్యార్థుల సమస్యల కోసం నిర్వహించే పోరాటాల్లోను హిమ బిందు చురుగ్గా పాల్గొని ఆ సంఘం అగ్ర నేతల మెప్పు పొందేది.హిమ బిందు మృతి చెందిన తర్వాత ఆమె అంత్యక్రియలు స్థానిక నెంబర్: 2 బస్తీలోని హిందూ స్మశాన వాటికలో నిర్వహించారు. హిమ బిందు మృతదేహాన్ని ఖననం చేశారు. తన కుమార్తె జ్ఞాపకాలను మరిచిపోలేక రెండు మూడు రోజులకు ఒకసారి తన బిడ్డను పూడ్చివేసిన ప్రదేశం కు వెళ్లి కన్నీటి చుక్కలను ధారబోస్తూ తన గుండె బరువు తగ్గేంత వరకు అక్కడే ఉండి వస్తుండేది. తన కుమార్తె జ్ఞాపకార్ధంగా సమాధిని నిర్మించుకునేందుకు అనుమతి ఇవ్వాలంటూ మున్సిపల్ కమిషనర్ తో పాటు చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు రెండు చేతులు జోడించి వేడుకుంటుంది.ఆ తల్లి గుండె రోదన ను అర్థం చేసుకొని మానవత దృక్పథంతో ఆలోచించి హిమ బిందు ఖననం చేసిన ప్రదేశంలో సమాధిని నిర్మచుకునేందుకు అనుమతి ఇవ్వాలంటూ మృతురాలి తల్లితండ్రులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు బంధువులు వేడుకుంటున్నారు.

# అన్నదాతలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటాం

**- ప్రతిపక్షాల మాటలు నమ్మి రైతులు ఆందోళనకు గురి కావద్దు**

**- ప్రతి ఎకరాకు సాగునీరు అందించి పంటలు ఎండిపోకుండా కాపాడుతాం**

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**






**రామడుగు, మార్చి 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం గాయత్రి పంప్ హౌస్ నుండి వరద కాలువకు నీటిని విడుదల చేయించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆయన మాట్లాడుతూచొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి రైతును కడుపులో పెట్టుకొని కాపాడుకుంటాం గాయత్రి పంపు హౌస్ నుండివరదకాలువకు నీటిని విడుదల చేయడానికి సాంకేతిక సమస్య అడ్డు వచ్చిందిగత ప్రభుత్వం కరెంటు బిల్లు చెల్లించకపోవడంతో విద్యుత్ శాఖ కరెంటు కనెక్షన్ తొలగించారు.రైతు సమస్యలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి కరెంటు సమస్యను పరిష్కరించాం. నిన్న సాయంత్రం గాయత్రి పంప్ హౌస్ నుండి వరద కాలువకు నీటిని విడుదల చేయించాము.చివరి మడి వరకు సాగునీరు అందజేయడానికి కృత నిశ్చయంతో ఉన్నాం.చివరి మడి వరకు సాగునీరు అందజేసి పంటలు ఎండిపోకుండా కాపాడుకుంటాం. ప్రతిపక్షాల మాటలు నమ్మి రైతులు ఆందోళనకు గురి కావద్దు.గతంలో పంటలకు సాగునీరు అందక నష్టం వచ్చిందని, నష్టపరిహారం చెల్లించాలని రైతులు అడిగితే వాళ్ల వాన పడి నష్టం వచ్చిందనుకోవాలని రైతులను హేళన చేసిన మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ కు ధర్నా చేసే నైతిక హక్కు లేదు.గత ఏడాది భారీ వర్షాలకు పంటలు దెబ్బతిని రైతులు పూర్తిగా నష్టపోతే, స్వయంగా ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ రామడుగు మండలంలో దెబ్బతిన్న పంటలను పరిశీలించి ఇక రాకు 10 వేల రూ.ల నష్టపరిహారాన్ని ప్రకటించాడు.చొప్పదండి నియోజకవర్గం లోని రైతులకు నష్టపరి హారాన్ని ఇప్పించలేని చేతగాని మాజీ ఎమ్మెల్యే రవిశంకర్.గాయత్రి పంపు హౌస్ నుండి వరద కాలు వకు నీటిని విడుదల చేయడానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిగార్లకు చొప్పదండి రైతాంగం పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

## ఫారెస్ట్ అధికారులు పోడు రైతులు సమన్వయంతో పోడు భూమి సమస్యలను పరిష్కరించుకోవాలి





**ములుగు జిల్లా, మార్చి 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఏటూరునాగారం మండలంలోని చినబోయినపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో గల చింతలమోరి గొత్తికోయగూడెంలో ఫారెస్ట్ అధికారులు అడవి చుట్టూ ట్రెంచ్ లు తీస్తున్నారని గ్రామస్తులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు గారికి తెలపగా మండల కాంగ్రెస్ నాయకులు ఆ గ్రామానికి వెళ్లి పోడు రైతులను ఫారెస్ట్ అధికారులను సమన్వయపరిచి సమావేశం నిర్వహించి పోడు రైతులు ఫారెస్ట్ అధికారుల మధ్య ఉన్న వివాదాన్ని సమస్యలను సమన్వయంతో పరిష్కరించుకోవాలని వాదోపా వాదాలకు వెళ్ళకూడదని కొత్తగా ఏవ్వరు కూడా చెట్టును నరకవద్దని గుత్తి కోయగూడెం వాసులకు కుల పెద్ద దేవయ్య కు చెప్పడం జరిగింది పోడు రైతులు సాగు చేసుకుంటున్న భూమిని ఫారెస్ట్ అధికారుల తీసుకోవద్దని వాటి లో నర్సరీల పేరుతో చెట్లను నటవద్దని కోరారు ఫారెస్ట్ అధికారులు పోడు రైతులను ఇబ్బందులకు గురి చేయ్యవద్దని కోరారు అదేవిధంగా పోడు రైతులను కొత్త పోడు తయారు చేస్తూ ఫారెస్ట్ అధికారులకు కూడా ఇబ్బందులు గురి చేయవద్దని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ అయుబ్ ఖాన్ జిల్లా అధికార ప్రతినిధి ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య సెల్ అధ్యక్షుడు చేల వినయ్ పిఎసిఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి గ్రామ కమిటీ అధ్యక్షుడు కుంభం రాజేష్ మండల నాయకులు సింగిరెడ్డి శ్రీరాములు యూత్ నాయకులు గంట ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## హైటెక్ పేపర్ కంపెనీ మహిళా వర్కర్ల ధర్నా

**- నిఘా వ్యవస్థ నిర్లక్ష్యంతో శ్రమ దోపిడీకి గురవుతున్న మహిళా వర్కర్లు**

**- కార్మిక చట్టాలు అమలు పరచడంలో అధికారుల అలసత్వం**




**హత్నూర, మార్చి 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని చింతల్ చెరు గ్రామ శివారులో గల హైటెక్ పేపర్ కంపెని ముందు మహిళా కార్మికులు ఆందోళన చేపట్టారు. గురువారం నాడు మహిళా కార్మికులు తమకు కార్మిక చట్టాల ప్రకారం వేతనాలు ఇతర సౌకర్యాలు కల్పించడం లేదని కంపెనీ యాజమాన్యం పై తిరుగు బాటు చేశారు. కంపెనీ మెయిన్ గేట్ ముందు బైఠాయించి నిరసనలు తెలిపారు. గత ఎనిమిది సంవత్సరాల నుండి పనిచేస్తున్న గుర్తింపు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీ చట్టాలను తుంగలో తొక్కి తమ శ్రమను దోచుకుంటున్నారని అన్నారు. 8 గంటలకు బదులు 10 గంటలు మహిళలు అని చూడకుండా వెట్టి చాకిరి చేయిస్తున్నారని ఆవేదన చెందారు. కంపెనీలో పని చేసే ఏ ఒక్కరికి కూడా పిఎఫ్,ఈఎసై ఇన్సూరెన్స్ లాంటి సౌకర్యాలు ఏమి లేవని అన్నారు. గత ఎనిమిది సంవత్సరాల నుండి కంపెనీ కార్యక్రమాలు జరుతున్న కనీస వేతనం కూడా ఇవ్వడం లేదని వాపోయారు. ప్రతి నెల సమయానికి వేతనాలు కూడా ఇవ్వడం లేదన్నారు. మహిళా కార్మికులకు సరైన వసతులు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన చెందారు. కుటుంబంలో కాని, తమకు కాని ఏదన్నా ఆరోగ్య సమస్య వస్తే ఈ కంపెనీలో పనిచేయడం వల్ల రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కార్మికులు ఆందోళన చేస్తు కొన్ని డిమాండ్లు యాజమాన్యం ముందు ఉంచారు. పిఎఫ్, ఈఎస్ఐ లేదా ఇన్సూరెన్స్ సౌకర్యం కుటుంభంతో సహా కల్పించాలి. 8 గంటలు పని గంటలు ఉండే విదంగా చర్యలు చేపట్టాలి. కనీస వేతనం 26 వేలు ఉండే విదంగా చూడాలి. అదనపు పనికి ఓటి వేతనం ఇవ్వాలి. కార్మిక చట్టాలను అమలు పర్చాలని డిమాండ్ చేశారు.

# కెసిఆర్ పాలనలో కోనసీమ

**- కాంగ్రెస్ పాలనలో కరువు సీమ - రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి సాగునీరు అందించక రైతన్న లిప్రాణాలను బలిగొంటున్నదని ఆరోపించిన మాజీ ఎమ్మెల్యే రవిశంకర్**








**రామడుగు, మార్చి 31(పిసిడబ్ల్యూ న్యూస్):** గంగాధర మండలం కురిక్యాల వరద కాలువ దగ్గర 500 మంది రైతులు, ప్రజాప్రతినిధులు లతో కలిసి వరద కాలువకు నీళ్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ధర్నా రాస్తారోకోనిర్వహించారు.మాజీ ఎమ్మెల్యే సుంకెరవి శంకర్ మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ రైతు ప్రభుత్వమని చెప్పి రైతులను ఆగం చేస్తున్నదన్నారు.కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే వెంటనే వరద కాలువకు మీకు విడుదల చేసి రైతన్నలను ఆదుకోవాలి.రైతుల పక్షాన పోరాటం చేస్తే అక్రమ అరెస్టుల పోలీస్ స్టేషన్ కు తరలింపు అక్రమ అరెస్టులు చెరసాలలు మాకు కొత్తేం కాదు.రైతుల పంట పొలాలకు నీళ్లు ఇప్పించని మేడిపల్లి సత్యం అసమర్ధతకు నిదర్శనం వెంటనే రాజీనామా చేయాలికెసిఆర్ 10 ఏండ్ల పాలనలో వరద కాలువ జీవనదిల పారిందన్నారు.కొన్ని వేల ఎకరాలు సాగులోకి వచ్చేవి.మళ్లీ కాంగ్రెస్ వచ్చింది కష్టాలను కరువులు తెచ్చింది.గత పది ఏళ్ల కింద కాంగ్రెస్ పాలనలో వరద కలలో చుక్కనీరు లేకుండేదేశానికి అన్నం పెట్టే రైతన్న పంట పొలాలకుసాగునీరుఅందించకుండా రైతుల కళ్ళల్లో కన్నీటిని చూస్తున్నారు.మళ్లీ 60 ఏళ్ల కింద గోస కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మళ్లీ వచ్చింది.ఆనాడు ఉద్యమ సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు సాగునీరు అందించకుండా ఇబ్బంది పెడితే ధర్నాలు రాస్తారోకోలు చేస్తే నీళ్లు అందించారు.అప్పుడైనా ఇప్పుడైనా మాది ఉద్యమ పార్టీ రైతుల పక్షాన పోరాటం చేస్తాం.ఒక్క ఎకరం కూడా ఎండిపోకుండా ప్రతిఎకరాకు సాగునీరు అందించాలిఎండిపోయిన పంటలకు రైతులకు ఎకరాకు 25 వేల రూపాయల పంటనష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇక్కడున్న స్థానిక ఎమ్మెల్యే దున్నపోతు మీద వర్షం పడ్డట్టు రైతుల గోస చేవినపడటం లేదు.రైతులను మోసగించిన కాంగ్రెస్ కు పార్లమెంట్ ఎన్నికలు ప్రజలు బుద్ధి చెప్తారన్నారు.రైతులు అన్నమో రామచంద్ర అంటున్న ప్రభుత్వానికి కనికరం లేదన్నారు.రైతులు సచ్చిపోతున్నారు.ప్రభుత్వం పట్టించు కోవడం లేదని, రైతుల బాధలుచూస్తుంట ే గుండ ె తరుక్కు పోతుందన్నారు.యాసంగిపంటలకు సాగునీ ళ్లు ఇవ్వడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైంది.ఎన్నికలకు ముందు రైతులకు కాంగ్రెస్ మాయమాటలు చెప్పిఅరచేతిలో వైకుంఠం చూ పిందన్నారు. కాంగ్రెస్ ప్రాజెక్టులను ఎండబెట్టి, సాగునీళ్లు ఇవ్వకు ండా రైతులను కన్నీరు పెట్టిస్తోందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే వంద మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు.రైతులను కన్నీరు పెట్టిస్తే కాంగ్రెస్ కి పుట్టగతులుండ అన్నారు. తెరాస నాయకులు పాల్గొన్నారు.

# మందు బాబులకు అడ్డగా.! బస్ షెల్టర్

**- గంధంపల్లి ప్రయాణికుల బస్ షెల్టర్ కబ్జా..!**
**- పట్టించుకోని అధికారులు..!**









**బయ్యారం,31(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలోని గంధంపల్లి పంచాయతీ పరిధిలో ప్రజల సౌకర్యార్థం ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా ఆ గ్రామ దాత వడ్లమూడి వెంకట సుబ్బారావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, ఖమ్మం ప్రధాన రహదారి పై గంధంపల్లి సెంటర్లో 1997లో బస్సు షెల్టర్ ను నిర్మించారు.ఈ బస్సు షెల్టర్ కు ఆనుకొని చిరు వ్యాపారులు,గుంపీ దారుడు బస్ షెల్టర్ ను బెల్ట్ షాపుగా మలుచుకొని మందుబాబులకు అడ్డాగా మారింది. గందంపల్లి చుట్టు పక్కల గ్రామాలు దుబ్బ గూడెం,సింగారం,గార్ల పరిసర ప్రాంతాల నుండి నిత్యం రద్దీగా ఉండే ప్రయాణికులకు నిలువ నీడ లేకుండా పోవడంతో ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామని ఆరోపిస్తున్నారు. బస్ షెల్టర్ నిర్మాణం చేసి ఉన్న దాని పర్యవేక్షణ చూడాల్సిన పంచాయతీ అధికారులు కానీ గ్రామ పెద్దలు కానీ పట్టించుకోవడంలేదని ఆరోపణలు ఉన్నాయి. ప్రయాణికుల సౌకర్యార్థం మందు వేసవిలో చెట్ల కింద కోటల ప్రాంతాలలో బస్సుల కోసం వేచి ఉండటం గమనార్హం. బస్సు షెల్టర్లోనికి వచ్చిపోయే ప్రయాణికులను రానీవ్వ కుండా కబ్జా చేసిన బెల్ట్ షాపు యజమాని ఈ ప్రాంతం తనదే నంటూ హుకుం జారీ చేయడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది.బస్ షెల్టర్ లో గతంలో వైద్య సిబ్బంది ప్రయాణ సమయంలో పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేశారని సమాచారం. కబ్జారాయిలు ఈ మధ్య కాలంలో వైద్య సిబ్బందిని కూడా ఆ బస్సు షెల్టర్లోనికి రానికపోవడం విశేషం.ఇంత జరుగుతున్న పంచాయతీ అధికారులు బస్ షెల్టర్ లో ఉన్న బెల్ట్ షాప్ పై చర్యలు తీసుకోకపోవడంపై ఆంతర్యం ఏమిటని ప్రయాణికులు, ఆ ప్రాంతవాసులు ప్రశ్నిస్తున్నారు.దీనిపై పోలీసు, మండల అధికారులు, గ్రామస్తులు చర్యలు తీసుకొని బస్ షెల్టర్ ప్రయాణికుల సౌకర్యార్థం ఉండే విధంగా,వేసవిలో చలి వేంద్రం ఏర్పాటు చేయాలని పలువురు వేడుకుంటున్నారు.దీని పై పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ మండల ఎంపిడిఓ బి.శ్రీనివాసరావు ను వివరణ కోరగా ఈ విషయం మా దృష్టికి రాలేదని దీనిపై వెంటనే చర్యలు తీసుకునే విధంగా పంచాయతీ సెక్రటరీ కి ఆదేశాలు జారీ చేస్తామని అన్నారు.

# నూతన సాంస్కృతిక సమాజ నిర్మాణానికై ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

**- ఏరువాక సాంస్కృతిక సభలో వక్తల పిలుపు ఉన్న**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మార్చి 31(పిసిడబ్ల్యూ న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని టీచర్స్ భవన్ నందు సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏరువాక సాంస్కృతిక సభ నిర్వహించడం జరిగింది. సభ ప్రారంభానికి ముందు అంతర్జాతీయ మానవ హక్కుల నేత, ఆదునిక పెరియార్ డాక్టర్ జయ గోపాల్ కి నివాళి అర్పించి అనంతరం సభను ప్రారంభించారు.సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ సమన్వయకర్త చార్వాక మాట్లాడుతూ డాక్టర్ జయ గోపాల్ తాను నమ్మిన సిద్ధాంతానికి తన తుది శ్వాస విడిచే వరకు కట్టుబడి ఉన్నాడని అంతర్జాతీయ మానవ హక్కుల ఉద్యమంలో తన జీవితకాలం పనిచేసాడని అంతేకాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాకుండా భారతదేశంలోని ఎనిమిది రాష్ట్రాల్లో హేతువాద, మానవతావాద ఉద్యమాల్ని నిర్మిస్తూ ప్రజల్లో ఉన్న మూడ విశ్వాసాలకు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు చేశాడని తెలిపారు. 2004వ సంవత్సరంలో శాస్త్రీయ విద్య – సమాన విద్య సాధన ధ్యేయంగా సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ విద్యార్థి సంఘాన్ని స్థాపించాడని తాను అప్పటినుండి ఎస్ఎస్ఎఫ్ లో క్రియాశీలకంగా పని చేస్తున్నానని తెలిపారు. భారత జాతీయ నూతన విద్యా విధానం 2020 పేరుతో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అశాస్త్రీయ విద్యా విధానాన్ని వ్యతిరేకంగా పోరాడాలని అదే డాక్టర్ జయ గోపాల్ కి ఇచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు.బొగ్గు రవ్వలు పుస్తక రచయిత గురిజాల రవీందర్ మాట్లాడుతూ సింగరేణి కార్మిక ఉద్యమంలో భాగంగా తాను ఎన్నో పోరాటాలలో ప్రత్యక్షంగా పాల్గొన్నానని తెలిపారు. తెలంగాణ సింగరేణి గని కార్మికుల చేసిన 56 రోజుల సమ్మె పోరాటంలో తాను చాలా క్రియాశీలకంగా పాల్గొని సింగరేణి యాజమాన్యంతో చర్చల్లో కార్మికుల పక్షాన పాల్గొన్నానని తెలిపారు. ప్రపంచంలోని చాలా దేశాల్లో కార్మికులు చేసిన పోరాటాలు ఆ దేశ పీడిత ప్రజల విముక్తి కోసం సాగినాయని సింగరేణి కార్మికులు చేసిన పోరాటం సైతం ఈ దేశ పీడిత ప్రజల పక్షాన నిలిచారని గుర్తు చేశారు. సింగరేణిలో జాతీయ మరియు ప్రాంతీయ కార్మిక సంఘాలు యాజమాన్యంతో కుమ్మక్కై కార్మికులకు వ్యతిరేకంగా యాజమాన్యాలకు అనుకూలంగా మారిన సందర్భాల్లో సింగరేణి గని కార్మికులు సంఘటితమై తమ హక్కులకై ఉద్యమించి పోరాటంలో ముందుండేవారని అన్నారు. రచయిత జంపాల విశ్వ మాట్లాడుతూ విశ్వం ఆవిర్భావం నుండి నేటి వరకు ప్రకృతిలో భాగంగా జరిగాయని ప్రకృతిలో భాగంగానే మానవుడు పరిణామ క్రమం జరిగిందని అందుకు శాస్త్రీయంగా నిరూపణ అయిన చార్లెస్ డార్విన్ పరిణామక్రమ సిద్ధాంతాన్ని గుర్తు చేశారు. అంతేకాకుండా జీవం పుట్టుకకు భూమి, నీరు,గాలి,అగ్ని, ఆకాశం పంచభూతాలు అవసరమని అన్నారు. ఈ విషయాన్ని కొన్ని వేల సంవత్సరాల క్రితమే చారువాకులు తమ సిద్ధాంతాలలో రాసిపెట్టి ఉంచారని వాటిని మనువాదులు కాల్చివేసి అసలు చరిత్రను కనుమరుగు చేశారని ప్రస్తుతం చారువాకులు ప్రచారం చేసిన పంచభూతాల సిద్ధాంతాన్ని ప్రజలకు అందించాలని లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. దళిత బహుజన గిరిజనులు బ్రాహ్మణీయ మనువాద భావజాలంలో ఆకర్షితులై ఆర్థికంగా శారీరకంగా మానసికంగా నష్టపోకూడదని అన్నారు.ఈ కార్యక్రమంలో లాయర్ పురుషోత్తం, మల్లెల రామనాథం, తాండ్ర వెంకటేశ్వర్లు, సంజీవ రావు, ఎట్టిప్రశాంత్, దేవదానం, నబీసాహెబ్,ముసలయ్య,సైదులు, గుమ్మడి రాజుల సాంబాన్న, సత్యనారాయణ, సంతోష్, సుమన్,స్టెల్లా, మంజుల, సమ్మయ్య, విరాకుమార్, బాసిత్, లిక్కి బాలరాజు,వీర భద్రం,శివ, కే వెంకటేశ్వర్లు,సిద్దెల రవి తదతరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు నిలయం చిట్యాల పోలీస్ స్టేషన్

**- ఎస్సై శ్రావణ్ కుమార్**



**చిట్యాల, మార్చి 31(పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల పోలీస్ స్టేషన్ శాంతిభద్రతలకు నిలయంగా 24 గంటలు ప్రజారక్షణ అనే ప్రజాదేయంగా పనిచేస్తున్నామని చిట్యాల ఎస్ఐ జి శ్రావణ్ కుమార్ అన్నారు మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని పోలీస్ స్టేషన్లో ప్రజలకు శాంతి భద్రతతో పాటు ప్రజాసేవనే తమ లక్ష్యంగా పనిచేస్తున్నామని, ప్రశాంత వాతావరణంలో చిట్యాల మండలం కొనసాగుతుందని ఈ సందర్భంగా మండల ప్రజలకు ఆయన ధన్యావాదాలు తెలపారు సర్కిల్ ఇన్స్పెక్టర్ డి మల్లేష్ యాదవ్ ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు నిఘా విభా గాన్ని ఏర్పాటు చేస్తూ మండల కేంద్రంలో నిఘా నేత్రాలు పనిచే యడం లేదని నా దృష్టి తీసుకొచ్చారని వెంటనే గ్రామస్తుల అధికారుల సహకారంతోటి నిఘా నేత్రాలు కూడా ఏర్పాటు చేస్తామని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని ఎవ్వరు కూడా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని అన్నారు, రాజకీయాలు వేరైనప్పటికీ ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని ఫ్రెండ్లీ పోలీస్ అనే విధానానికి సిద్ధాంతానికి పోలీసులుఎప్పుడూ కూడా కట్టుబడి ఉంటారని ఆయన అన్నారు.

## మరోసారి మోడీని ఆశీర్వదించండి

**- బిజెపి జిల్లా అదుక్షుడు గంట రవి**



**నర్సంపేట, మార్చి 31(పిసిడబ్ల్యూ న్యూస్):**లబ్ధిదారుల సంవృద్ధి అభియాన్ కార్యక్రమంలో భాగంగా బిజెపి నర్సంపేట పట్టణ కేంద్రంలో బూత్ నంబర్ 161,162లలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారాములు ఆధ్వర్యంలో లబ్ధిదారులను కలిసి గత 10సంవత్సరల నుండి నేటి వరకు కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారం చేపట్టిన రోజు నుండి కేంద్రం ప్రభుత్వం నుండి అనేక సంక్షేమ పథకాల ద్వారా లబ్దిపొందిన లబ్ది దారులను వరంగల్ జిల్లా బిజెపి అద్యక్షుడు గంట రవికుమార్ ప్రత్యేక్షంగా కలిసి వారి ఇంటికి స్టిక్కర్లు అంటించి, సరల్ యాప్ లో అప్లోడ్ చేయించి,మరొక సారి మోడీని ఆశీర్వధించాలి అని కోరడం జరిగింది.డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి నియోజకవర్గం చేరికల కమిటీ చైర్మన్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్ ,నర్సంపేట కౌన్సలర్లు, నర్సంపేట పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు,వివిధ మోర్చా నాయకులు, ,బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు , బిజెపి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపని ప్రజాప్రతినిధులు ఎందుకు..?

**- తిలక్ స్టేడియంలో మురికి నీరు ప్రవహిస్తున్న చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు**

**మంచిర్యాల, మార్చి 31(పిసిడబ్ల్యు న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలో పట్టణంలోని తిలక్ స్టేడియం దుర్గంధ భరితంగా మారుతుందని పలుమార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించిన పట్టించుకున్న పాపాన పోలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తిలక్ స్టేడియం పిల్లలకు ఆటలపరంగా, పెద్దలకు ఆరోగ్యపరంగా ఈ గ్రౌండ్ ఉన్నప్పటికీ చుట్టుపక్కల నుండి మొరుగునీరు చేరి దుర్గంధ భరితంగా మారటమే కాకుండా చుట్టుపక్కల వారు చెత్తాచెదారం వేయటం శనకాలు ,వానరం ద్వారా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఇంత జరుగుతున్న కూడా మున్సిపల్ సిబ్బంది పట్టించుకోవటం లేదని అసలు పట్టణంలో మున్సిపాలిటీ ఉన్నట్టా లేనట్టా అని ప్రజలు మండిపడుతున్నారు. అందరికీ ఆరోగ్యానికి ఉపయోగపడేఈ గ్రౌండ్ లోకి డ్రైనేజీ వాటర్ ఎక్కడి నుంచి వస్తుందో చూసి వెంటనే అరికట్టి అందరికీ ఆరోగ్యాన్ని ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

